క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ కౌన్సిలర్



కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కౌన్సిలర్ ఏర్పుల తర్షనరవి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండలోని 15వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఏర్పుల తర్షనరవి, డాక్టర్ ఏర్పుల యాదగిరి మంగళవారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా నల్లగొండ పట్టణంలోని పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనార్టీ నాయకులు మహ్మద్ జహంగీర్, అజ్మతుల్లాఖాన్, మహ్మద్‌గౌస్, ఇంతియాజ్, మొహినొద్దీన్ తదితరులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, బొర్ర సుధాకర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి గౌడ యూత్ నాయకులు

కేతేపల్లి : మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ గౌడయూత్ నాయకులు నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో మాందాసు సురేష్, మాందాసు సతీష్, పవన్ కళ్యాణ్, సాయి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్న, దూబని లక్ష్మణ్, టంగుటూరి వెంకన్న, పాపయ్య, ప్రభాకర్, సురేష్, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు నకిరేకల్ విద్యార్థి



సాయిచరణ్

నకిరేకల్ : ఇటీవల నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన డివిజన్ స్థాయి అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెంలో నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న కె.సాయిచరణ్ ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడని ఆ పాఠశాల హెచ్‌ఎం.కే.రాములు, పీఈటీ రాపోలు శైలజ తెలిపారు. సాయి చరణ్‌ను పాఠశాల అధ్యాపకులు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

శాలిగౌరారం : మండల కేంద్రంలోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ గోగుల శ్రీధర్ తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని శాలిగౌరారం, ఆకారం, భైరవునిబండ, వల్లాల, వంగమర్తి గ్రామాల్లోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

నార్కట్‌పల్లి మండలంలో..

నార్కట్‌పల్లి : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ చంద్రశేఖర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అక్కెనపల్లి ఫీడర్ పరిధిలో విద్యుత్ తీగలకు చెట్లకొమ్మలు అడ్డుగా ఉన్నందున నెమ్మాని, నక్కలపల్లి, అక్కెనపల్లి, అమ్మనబోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

'బీఆర్‌ఎస్ పార్టీకే ఎమ్మార్పీఎస్ మద్దతు'

శాలిగౌరారం : తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీకే టీఎమ్మార్పీఎస్ మద్దతు ఇస్తున్నట్లు టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సిరుపంగి నరేశ్ తెలిపారు. శాలిగౌరారం మండల కేంద్రంలో మంగళవారం జరిగిన టీఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసమావేశంలో మల్లేష్, నర్సయ్య, వెంకటేశ్వర్లు, రవి, లక్ష్మీనారాయణ, మోహన్, సైదులు, వెంకన్న, పరుశురాములు, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానం ప్రారంభం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బండి కన్వెన్షన్‌లో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి డిసెంబరు 13 వరకు నిర్వహించే నిత్యాన్నదాన కార్యక్రమాన్ని 35వ వార్డు కౌన్సిలర్, అయ్యప్ప గురుస్వామి కొమ్ము శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు గురుస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప, ఆంజనేయ, భవాని, శివ, దత్తాత్రేయ, లక్ష్మీతిరుపతమ్మలతో పాటు వివిధ మాలధారణస్వాములకు 41 రోజుల పాటు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నిత్యఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఇటిక్యాల సైదులు, బండి యాదగిరిరెడ్డి, మంత్రాల రుణాల్‌రెడ్డి, రవినాయక్, గార్లపాటి శేఖర్‌రెడ్డి, దైద కాశయ్య, శౌలతో పాటు పలువురు అయ్యప్ప, వివిధ మాలధారణ స్వాములు ఉన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గురుస్వామి

బీఆర్‌ఎస్ పార్టీకి అండగా నిలవాలి

- నల్లగొండ అభ్యర్థి భూపాల్‌రెడ్డి



నల్లగొండ టూటౌన్ : బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడానికి అన్నివర్గాల ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి అండగా నిలవాలని నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ మండల వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్, కొత్తపల్లి సర్పంచ్ రొమ్ముల నాగయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 150 మంది మహిళలు, యువకులు భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన కోమటిరెడ్డి నల్లగొండను అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశాడన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఐదేళ్లలోనే రూ.1350 కోట్లు తీసుకువచ్చి నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించానని అన్నారు. తనను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

కనగల్ : నల్లగొండ ఎమ్మెల్యేగా కంచర్ల భూపాల్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి నర్సిరెడ్డి, యడవల్లి పీఏసీఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్ మంగళవారం జి యడవల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులున్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కాశయ్యగౌడ్

నల్లగొండ టౌన్: ఆర్జాలబావిలో మహిళా కౌన్సిలర్ జేరిపోతుల అశ్విని భాస్కర్‌గౌడ్‌పై దాడికి పాల్పడిన బీఆర్‌ఎస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి కాశయ్యగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండలోని గౌడ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాసేవలో ఉన్న బీసీ మహిళలపై అగ్రవర్ణాలు దాడికి పాల్పడడాన్ని యావత్తు గౌడ సమాజం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ సమావేశంలో గౌడ సంఘం కార్యదర్శి ఎరుకల శంకర్‌గౌడ్, కోశాధికారి బండారు గోవర్ధన్‌గౌడ్, నిమ్మల పిచ్చయ్యగౌడ్, నకిరేకంటి లాలయ్యగౌడ్, జేరిపోతుల శంకర్‌గౌడ్, అన్నెబోయిన సత్యనారాయణగౌడ్, గురజా ఎల్లయ్యగౌడ్, వీరమల్ల నాగరాజుగౌడ్, మాదగోని దశరథగౌడ్, జేరిపోతుల సైదులుగౌడ్, లక్ష్మయ్యగౌడ్, వీరయ్యగౌడ్, సురిగి మారయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు : మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన గోపనబోయిన కిరణ్ మృతి చెందడంతో ఆయన అంత్యక్రియలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు దోటి నారాయణ మంగళవారం రూ. 20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంభంపాటి వెంకటయ్య, మందలు అంజయ్య, దోటి గణేశ్, చిలువేరు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తాం



నల్లగొండలో ప్రచారం చేస్తున్న కోమటిరెడ్డి

- నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని 7,9 వార్డుల్లోని పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ దత్తత పేరుతో నల్లగొండ నియోజకవర్గ ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేశారని అన్నారు. నల్లగొండలో ఒక్క రోడ్డు వేస్తే నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చెందినట్లా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, 7వ వార్డు ఇన్‌చార్జ్ గుండగోని సాయి, మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, 9వ వార్డు కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య, పిల్లి రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సతీమణి ప్రచారం



ప్రచారం చేస్తున్న కోమటిరెడ్డి సబిత

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి సబిత, కూతురు శ్రీనిధి మంగళవారం నల్లగొండ పట్టణంలోని 31, 32 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. 31వ వార్డు కౌన్సిలర్ ఖయ్యూంబేగ్, కౌన్సిలర్ బుర్రి చైతన్య శ్రీనివాస రెడ్డి, కేసాని కవిత, దుబ్బ రూప, వంగాల సుమతి, అనిల్‌రెడ్డి, స్వాతి సైదిరెడ్డి, మౌనిక, గాదె ఉమారాణి, రఫీ, ముజ్జు, అఖిల్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలి

కనగల్ : చేయి గుర్తుపై ప్రజలందరూ ఓటు వేసి బీఆర్‌ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం కనగల్ మండల పరిధిలోని పొనుగోడు, కురంపల్లి, రామచంద్రపురం, జి ఎడవెల్లి, బచ్చన్నగూడెం, మారుతినేనిగూడెం, బుడుమర్లపల్లి, బోయినపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, గడ్డం అనూప్ రెడ్డి, మందడి రామచంద్రారెడ్డి, నర్సింగ్ సునీతకృష్ణయ్య, గోలి జగాల్‌రెడ్డి, మెరుగు శివయ్య, నాంపల్లి నరసింహ, కొప్పుల యాదగిరి రెడ్డి, దిలీప్ రెడ్డి, బండమీద అంజయ్య పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాలి

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు నామినేషన్ వేసిన నుంచి ప్రచారం ముగింపు వరకు ఎన్నికల ఖర్చుల వివరాలను ఎన్నికల వ్యయ పరిశీలకులకు తెలియజేయాలని మునుగోడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18, 22, 27 తేదీల్లో చండూరు ఆర్డీఓ కార్యాలయంలో అభ్యర్థులు రికార్డులతో సహా హాజరు కావాలన్నారు. హాజరుకాని అభ్యర్థులపై ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటారని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



ఊకొండిలో మాట్లాడుతున్న రాజగోపాల్ రెడ్డి

- మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు : పేదల సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మునుగోడు మండలంలోని కొరటికల్, గూడపూర్, పులిపలుపుల, కల్వలపల్లి, ఊకొండి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనకు చరమగీతం పాడితేనే రాష్ట్రంలోని పేదలకు మేలు జరుగుతుందన్నారు. నవంబర్ 30న చేయి గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, నారబోయిన రవి ముదిరాజ్, పోలగోని సత్యం గౌడ్, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, దోటి నారాయణ, మందుల బీరప్ప, నడిపల్లి యాదగిరి, మేడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వాహనం తనిఖీ

ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మంగళవారం ఎన్నికల ప్రచా రానికి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వాహనాన్ని మునుగోడు మండలం గూడపూర్ చెక్ పోస్టు వద్ద అధికారులు తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.



రాజగోపాల్‌రెడ్డి వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీస్ అధికారులు

ఘనంగా జాతీయ బాలల దినోత్సవం



నల్లగొండలోని ఓక్ ట్రీ పాఠశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



నకిరేకల్ : ఎస్పీఆర్ స్కూల్‌లో..



చిట్యాల : భవిత కేంద్రంలో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు

నల్లగొండ : మహిళా, శిశు, వికలాంగ, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నల్లగొండలోని బాలసదనం, శిశుగృహాల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీఎస్ అధికారిణి కె.వి. కృష్ణవేణి మాట్లాడుతూ బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న బాలికలు పాలిటెక్నిక్ కోర్స్ చదివేందుకు ఎటువంటి పరీక్ష లేకుండా నేరుగా ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. బాలసదనంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ కృష్ణ, ఇ.భాస్కర్, వి.లక్ష్మీకిరణ్, కె.వెంకన్న, ఇ.హరిత, కె.గణేశ్, బి.మహేశ్, తేజస్వీ, యస్.విద్య, మందుల వెంకటసింహ, రేవతి, అంజలి, రాము, నరసింహారావు, ఎల్లేశ్వర్, మహేష్, ఆంజనేయులు, స్వాతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ఓక్ ట్రీ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు, నాటక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గింజల నరేందర్‌రెడ్డి, డైరెక్టర్ గడ్డం మంగారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు వి.రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్పీఆర్ స్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. చిన్నారులు జాతీయ నేతల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కన్నయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : స్థానిక సన్ షైన్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పాఠశాల కరెస్పాండెంట్ కోడి వెంకన్న పూలమాల వేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చిట్యాల: పట్టణంలోని భవిత విద్యావనరుల కేంద్రంలో మంగళవారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ స్కూల్ పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి దివ్యాంగ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయుడు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, పీఎస్ హెచ్‌ఎం గోలి స్లీవమ్మ, బాదం భిక్షపతి, ఉపాధ్యాయులు అనిత, నేహ, రాము, మధు పాల్గొన్నారు.

నాటక ప్రదర్శన

నార్కట్‌పల్లి : పట్టణ సమీపంలోని కామినేని దంత వైద్యశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తదుపరి డిపార్ట్‌మెంటు ఆఫ్ ఫిడియాటిక్, ప్రివెంటివ్ డెంటిస్ట్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్న పిల్లల పంటి సంరక్షణపై నాటక ప్రదర్శనతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బెస్ట్ స్మైల్ అవార్డులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. మహేష్, డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్మయి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లలితాదేవి తదితరులున్నారు.

చిన్నారులకు స్వీట్లు పంపిణీ

మర్రిగూడ : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు మండల కేంద్రానికి చెందిన యువత బిస్కెట్లు, చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెరుకు శ్రీరాములుగౌడ్, నల్ల రాఘవేందర్ గౌడ్, పానగంటి తేజ, సాయినాథ్, చందర్, నల్ల శంకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ మండల కేంద్రంలోని సెయింట్‌మేరీ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. కరస్పాండెంట్ పులిరాజు, ప్రిన్సిపాల్ ఝాన్సీలక్ష్మీ, ఉపాధ్యాయులు సంతోషిని, శ్రీలత, మమత, సుమలత, వసంత, స్వాతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ పరమేశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర జెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

- మునుగోడు నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి



మునుగోడులో మాట్లాడుతున్న నర్సిరెడ్డి

మునుగోడు : ఎర్ర జెండాతోనే పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని మునుగోడు నియోజకవర్గ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి అన్నారు. కల్వకుంట్ల, చీకటిమామిడి, కొంపల్లి, దుబ్బకాల్వ, చొల్లేడు, మునుగోడు గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ సమస్యలపై పోరాడే తమను చట్ట సభలకు పంపాలని కోరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో సుత్తె కొడవలి గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం, ఎంపీటీసీ చాపల మారయ్య, నాయకులు మిర్యాల వెంకన్న, మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, బొట్టు శివ, యసరాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'బంతిపూలు' పుస్తకం ఆవిష్కరణ



కథల పుస్తకం ఆవిష్కరిస్తున్న విద్యార్థినులు

చండూరు : కథలు విద్యార్థుల్లో విలువలను పెంపొందించడమే కాకుండా వారి జీవితాలను తీర్చిదిద్దుతాయని చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎడ్ల భిక్షం అన్నారు. మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాల సాహితీవేత్త ఆంగ్ల ఉపాధ్యాయుడు బుచ్చిరెడ్డి రాసిన 'బంతిపూలు' అనే బాలల కథల పుస్తకాన్ని పిల్లలతో ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే కథలను చదవడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. రచయిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో మంచి పౌరులుగా ఎదిగేందుకు కథలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఉపాధ్యాయురాలు జి.అలివేలు, మమత, వాసంతి, సైదులు, వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, నరసింహారావు నాగశ్రీ, విజయలక్ష్మి, భార్గవి, సోఫియా, సరిత, యాదయ్య, లియాకత్ అలీ, సుధాకర్‌రెడ్డి, సునీత, శైలజ, రేణుక, డాన్స్ మాస్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయం వద్ద భక్తుల సందడి



పలు రకాల పుష్పాలతో అమ్మవారి అలంకరణ

కనగల్ : భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మహిళా భక్తులు బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లుబెల్లి నర్సింహారెడ్డి, ఈఓ జల్లేపల్లి జయరామయ్య, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సతీమణి, కూతురు పూజలు

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుకుంటూ శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం వద్ద కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సతీమణి సబితారెడ్డి, ఆయన కూతురు శ్రీనిధి రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ చీదేటి వెంకట్‌రెడ్డి, పాలకూరి సైదులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నకిరేకల్ : బీఆర్‌ఎస్ నాయకుడు, నకిరేకల్ మాజీ ఉప సర్పంచ్ మంగినపల్లి రాజు తన అనుచరులతో కలిసి మంగళవారం నకిరేకల్‌లో శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పూజర్ల శంభయ్య, బచ్చుపల్లి గంగాధర్‌రావు, వంటెపాక యేసు రత్నం, సకినాల రవి పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు మంగళవారం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, సర్పంచ్ బెజవాడ సరోజనసైదులు, మహేశ్వరం నాగేష్, ఉప సర్పంచ్ ముత్యాల లింగయ్య, బొడ్డుపల్లి జానయ్య, బొజ్జ శ్రీను, గణేశ్ తదితరులు ఉన్నారు.

కట్టంగూర్ మండలంలో మద్యం పట్టివేత

కట్టంగూర్ : మండలంలోని కురుమర్తి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన బీరు బాటిళ్లను మంగళవారం జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. నల్లగొండలోని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శంభుప్రసాద్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ కట్టంగూర్ మండలంలోని కురుమర్తి గ్రామంలో అక్రమంగా మద్యం నిల్వ చేశారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది గ్రామంలో మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.21,287 విలువైన 131 బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. బీరు బాటిళ్లను నిల్వ ఉంచిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఏఈఎస్ కిషన్‌నాయక్, సీఐ శ్రీనివాస్‌నాయక్, ఎస్ఐ శివకృష్ణ, సిబ్బంది శేఖర్ రెడ్డి, బ్రహ్మం, రమేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

కేతేపల్లి : మండలంలోని కొండకిందిగూడెం గ్రామానికి చెందిన 50 మంది యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక సర్పంచ్ గోలి మంజుల వేణుమాధవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో యూత్ నాయకులు కేశబోయిన సతీష్, దొంతం ఉపేందర్, పుట్ట సతీష్, పుట్ట సైదులు, కోట్ల సాయి, అల్లి ప్రశాంత్, అల్లి మహేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గుజ్జ, జనగాం గ్రామాల్లో మంగళవారం కేంద్ర బలగాలు, పోలీస్‌లు కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యకమంలో ఎస్ఐ రాఘవేంద్ర, ఏఎస్ఐ శ్రీనివాస్, లింగారెడ్డి, సింగం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయాల్లో పూజలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని శివాలయం, చైతన్యనగర్ శ్రీ శ్రీ ఉమామహేశ్వరస్వామి టెంపుల్‌లో మంగళవారం కార్తీక మాసం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. మహిళలు తెల్లవారు ఝామునుంచి ఆలయాలకు చేరుకుని కార్తీక దీపాలను వెలిగించి పూజలు చేశారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని దంజిలాల్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ గురుకుల బాలికల విద్యాలయంలో దేవరకొండ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి టీ.రవీందర్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు న్యాయశాస్త్రంపై, క్రిమినల్, సివిల్ కేసులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్రావతి, దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమా మహేశ్వర్, సెక్రటరీ మాడెం రాములు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామ సర్పంచ్ నందిపాటి రాధరమేష్‌తో పాటు ఉప సర్పంచ్ ఆకుల అనిల్, పలువురు వార్డు సభ్యులు మంగళవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్, సురిగి నర్సింహగౌడ్, బోయ గాలయ్య, మునుకుంట్ల మల్లయ్య, పంతంగి రవి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న బొమ్మరబోయిన కేశవులు

చండూరు : పౌరులకు రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం ఓటు హక్కు అని సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. మంగళవారం చండూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ఎవరైనా నచ్చకపోతే నోటాకు ఓటేయాలన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహ, చండూర్ డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.